RNI-TELTEL/2017/72695

19 అక్టోబర్ 2022

శుభ
# తెలంగాణ

బుధవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :231

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

# టీఆర్ఎస్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు

### కారును పోలిన గుర్తులను ఇతరులకు కేటాయించవద్దన్న టీఆర్ఎస్

### ఈసీ నుంచి స్పందన రాకపోవడంతో హైకోర్టులో పిటిషన్ వేసిన వైనం

### మొత్తం 8 గుర్తులను ప్రస్తావించిన అధికార పార్టీ

### ఎన్నికల ప్రక్రియ మొదలైనందున జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు ఉప ఎన్నికల ముందు తెలంగాణలో అధికార పార్టీ టీఆర్ఎస్ కు షాక్ తగిలింది. తన ఎన్నికల గుర్తు కారును పోలిన గుర్తులను స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించకుండా కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేయాలన్న టీఆర్ఎస్ పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ప్రస్తుతం మునుగోడు ఉప ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని కోర్టు తెలిపింది.

మునుగోడు ఉప ఎన్నికల్లో తమ గుర్తు కారును పోలిన గుర్తులను స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించడం ద్వారా తమకు నష్టం జరుగుతోందని, ఈ విషయంలో ఇప్పటికే పలు ఎన్నికల్లో తమకు నష్టం జరిగిందని, తాజా ఉప ఎన్నికల్లో అయినా తమ గుర్తును పోలిన గుర్తులను ఇతరులకే కేటాయించరాదంటూ కేంద్ర ఎన్నికల సంఘాన్ని టీఆర్ఎస్ కోరిన సంగతి తెలిసిందే. ఈసీ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం, మునుగోడు ఉప ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో టీఆర్ఎస్ తాజాగా తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. టీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్ పై తెలంగాణ హైకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ విచారణ సందర్భంగా తమ పార్టీ గుర్తు కారును పోలినట్టుండే... కెమెరా, చపాతీ రోలర్, డోలీ, రోడ్ రోలర్, సబ్బు పెట్టె, టీవీ, కుట్టు మిషన్, ఓడ గుర్తులను మునుగోడు ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించకుండా ఈసీని ఆదేశించాలని టీఆర్ఎస్ కోరింది.




అయితే ఇప్పటికే మునుగోడు ఎన్నికల ప్రక్రియ మొదలైనందున తాము జోక్యంచేసుకోలేమంటూ హైకోర్టు పేర్కొంటూ.. టీఆర్ఎస్ పిటిషన్ ను కొట్టేసింది.

## జీనోమ్ వ్యాలీలో రూ. 1100 కోట్ల పెట్టుబడులకు కేటీఆర్ శంకుస్థాపన




**హైదరాబాద్(శుభ తెలంగాణ)**రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్ రంగం విలువ 2030 నాటికి 100 బిలియన్ డాలర్లు చేరేలా తెలంగాణ ప్రయాణం కొనసాగిస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రయాణాన్ని సాగిస్తున్నామని తెలిపారు. జీనోమ్ వ్యాలీలో రూ. 1100 కోట్ల విలువైన బయో ఫార్మా హబ్ సహా ఐదు ప్రాజెక్టులకు కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడారు. జీనోమ్ వ్యాలీ స్పేస్ కోసం రోజురోజుకు డిమాండ్ పెరుగుతుందని తెలిపారు. అనేక కొత్త కంపెనీలు రావడంతో పాటు ఇప్పటికే కొన్ని కంపెనీలు తమ విస్తరణను చేపట్టాయని పేర్కొన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో పెట్టుబడులతో దేశంలోనే జీనోమ్ వ్యాలీ కీలకంగా ఎదిగిందని మంత్రి స్పష్టం చేశారు. జీనోమ్ వ్యాలీ తెలంగాణతో పాటు దేశానికి ఎంతో కీలకమైందన్నారు. జీవ ఔషధ రంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు చిత్తశుద్ధితో పని చేస్తున్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి, కంపెనీల విస్తరణతో రానున్న రోజుల్లో 20లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంగల స్పేస్ అదనంగా తోడవుతుందన్నారు. రూ. 1100కోట్ల పెట్టుబడితో ప్రారంభించిన ఈ ఐదు ప్రాజక్టుల ద్వారా మూడువేలమందికి ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు ఆయన చెప్పారు. దేశంలోని అన్ని క్లస్టర్లలో ఉన్న ప్లగ్ అండ్ ప్లే సౌకర్యంకన్నా ఎక్కువ ప్లగ్ అండ్ ప్లే సౌకర్యం జీనోమ్ వ్యాలీలో ఉన్నదని, ఇంకా విస్తరిస్తున్నామన్నారు. మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ అనుకూల విధానాలు,

వివరాలు2లో..

## ఎన్నికల హామీలు ఎక్కడ అమలు చేశారు?


- టీఆర్ఎస్, బీజేపీ నేతలకు టీపీసీసీ అధ్యక్షుడి సూటి ప్రశ్న
- అభివృద్ధి నిధులు ఎన్ని తెచ్చారో లెక్క చెప్పాలని డిమాండ్
- హుజురాబాద్, దుబ్బాకలకు కేంద్రం నుంచి తెచ్చిన నిధులు ఎన్ని?
- బీజేపీ ఎమ్మెల్యేలు ఈటల, రఘునందన్ లను నిలదీసిన రేవంత్



**హైదరాబాద్(శుభ తెలంగాణ)**ఎన్నికల సమయంలో హామీలు గుప్పించడం.. ఎన్నికలు పూర్తవగానే వాటిని అటకెక్కించడం బీజేపీ, టీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శించారు. తమను గెలిపిస్తే కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామన్న హామీలను ఎన్ని నెరవేర్చారో చెప్పాలని బీజేపీ నేతలను ఆయన ప్రశ్నించారు. దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల సంగతేంటని టీఆర్ఎస్ నేతలను నిలదీశారు. తమ నియోజకవర్గాల్లో ఎంత అభివృద్ధి జరిగింది, కేంద్రం నుంచి తీసుకొచ్చిన నిధులకు సంబంధించి లెక్కలు చెప్పాలని బీజేపీ ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్ లను రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా మళ్లీ అవే హామీలు ఇస్తున్న నేతలను నమ్మొద్దని ప్రజలను కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతినే గెలిపించాలని ప్రజలను కోరారు. ఓటమి రుచి చూస్తేనే టీఆర్ఎస్, బీజేపీలు తమ హామీలను అమలు చేస్తాయని చెప్పారు. మునుగోడు ఎన్నికల ప్రచారంలో తనను నిలదీస్తున్న ప్రజలను

వివరాలు2లో..

## భారతదేశ కీర్తిని పెంచే శక్తి బీజేపీకే ఉంది



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా టీఆర్ఎస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందని, అందుకే వందమంది ఇన్ చార్జ్ లను నియమించిందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. దేశంలోనే ఎక్కడా

వివరాలు2లో..

## ఈసారి పాల్వాయి స్రవంతికి అవకాశం ఇవ్వండి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):**రాజకీయ బలబలాలను చూపించుకోవడానికే టీఆర్ఎస్, బీజేపీ మునుగోడు ఉప ఎన్నికను తీసుకొచ్చాయని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క అన్నారు. గతంలో పాల్వాయి గోవర్ధన్ రెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకుని ఓటర్లు ఆయన కూతురు పాల్వాయి స్రవంతిని గెలిపించాలన్నారు. ఉప ఎన్నిక ప్రచారంలో ప్రజల నుంచి కాంగ్రెస్

వివరాలు2లో..

# తెలంగాణ జనసైనికులు సిద్ధం కండి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):**తెలంగాణలోనూ జన సైనికులు సిద్ధంగా ఉండాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. "త్వరలోనే కొండగట్టు నుంచి యాత్ర మొదలు పెడుదాం.. గట్టిగా పని చేయాలి" అని రాష్ట్రంలోని పార్టీ క్యాడర్ కు ఆయన సూచించారు. తెలంగాణలో అభివృద్ధి జరగకపోతే శ్రీకాంతాచారి లాంటి అమరుల త్యాగాలు వృథా అవుతాయన్నారు. పోరాటం చేసే ధైర్యం తనకు తెలంగాణ గడ్డ నుంచే వచ్చిందని పేర్కొన్నారు. "వేలాది మంది ఆత్మబలిదానం, త్యాగాల వల్ల తెలంగాణ ఏర్పడింది.. నాకు స్ఫూర్తినిచ్చే గడ్డ తెలంగాణ

వివరాలు2లో..

## మునుగోడు అభివృద్ధిపై ఎక్కడైనా సరే చర్చకు సిద్ధం



**హైదరాబాద్(శుభ తెలంగాణ)**మునుగోడు అభివృద్ధిపై ఎక్కడైనా సరే చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి

వివరాలు2లో..

## బీఎస్పీ అధికారంలోకి వస్తే పేదల భూములు రెగ్యులరైజ్ చేస్తాం



**హైదరాబాద్(శుభ తెలంగాణ)**సీఎం కేసీఆర్ నివసించడానికి వందల ఎకరాల భూమి ఉంటది కానీ, పేదలు 60 గజాల పూరీ గుడిసెలలో ఉండడానికి అర్హులు కాదా? అని బీఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ రెవెన్యూ సర్వే నం.283లో ఇటీవల గుడిసెలు వేసి భూ హక్కుదారుల

వివరాలు2లో..

## నేడు జేపీ నడ్డా సమక్షంలో బీజేపీలోకి బూర నర్సయ్యగౌడ్



**హైదరాబాద్(శుభ తెలంగాణ)** రాష్ట్రం బంగారు తెలంగాణ కాలేదని, కేవలం కేసీఆర్ ఫ్యామిలీ మాత్రమే బంగారమైందని రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇన్ చార్జ్ తరుణ్ చుగ్ అన్నారు. తన కుటుంబం కోసం తెలంగాణ ప్రజలను కేసీఆర్ బలిచేశాడని ఆరోపించారు. బంగారు తెలంగాణను కేసీఆర్ చోరీ చేశారని ఆరోపించారు. తెలంగాణ కేవలం ఒక కుటుంబం కోసం మాత్రమే ఏర్పడిందన్నారు. ఎనిమిదేళ్లుగా రాష్ట్రంలో కుటుంబ పాలన వల్ల రాష్ట్రం అభివృద్ధిలో

వివరాలు2లో..

## రాజగోపాల్ రెడ్డితోనే మునుగోడు అభివృద్ధి



**హైదరాబాద్(శుభ తెలంగాణ)**రాజగోపాల్ రెడ్డితోనే మునుగోడు అభివృద్ధి జరుగుతుందని బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ వెల్లడించారు. మర్రిగూడెంలో ఎన్నిక ప్రచారం నిర్వహించిన ఆయన.. మర్రిగూడెం అభివృద్ధికి

వివరాలు2లో..

## ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకూ కటాఫ్ ప్రకటించాలి



వివరాలు2లో..

# నేడు జేపీ నడ్డా సమక్షంలో బీజేపీలోకి బూర నర్సయ్యగౌడ్

-మొదటి పేజి తరువాయి

వెనుకబడిందన్నారు. డబుల్ బెడ్ రూమ్, దళిత బంధుతో సహా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని రాష్ట్రంలో సరిగా అమలు చేయడం లేదంటూ మండిపడ్డారు. ఏ ఉద్దేశం కోసం రాష్ట్రం ఏర్పడిందో ఆ కలను కేసీఆర్ నెరవేర్చలేదన్నారు. మహిళలు, యువకులు, డాక్టర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల వారు రాష్ట్రంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.రాష్ట్రాభివృద్ధి కోసం కోసం పాటుపడే ప్రతి ఒక్కరిని బీజేపీ పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని తరుణ్ చుగ్ చెప్పారు. బంగారు తెలంగాణ బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు. 1969 నాటి ఆశలను కేసీఆర్ వమ్ము చేశారని మండిపడ్డారు. బూర నర్సయ్య గౌడ్ ను బీజేపీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బూర నర్సయ్యగౌడ్ కు రాష్ట్రంలో మంచి పేరుందని, డాక్టర్ గా ఉండి రాజకీయాల్లోనూ మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. రాజకీయాల్లో ఉండి ప్రజలకు చాలా సేవలు చేశారని చెప్పారు. మురికిని క్లీన్ చేయడానికి రాజకీయాల్లో బూర నర్సయ్య గౌడ్ వచ్చారని అన్నారు. రేపు ఉదయం 11 గంటలకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా సమక్షంలో బూర నర్సయ్య గౌడ్ బీజేపీలో చేరనున్నారు. ఢిల్లీలో తరుణ్ చుగ్ ను బూర నర్సయ్య గౌడ్ కలిశారు.పదవుల కోసం కాదు..తెలంగాణ ఉద్యమానికి బీజేపీ సీనియర్ నాయకురాలు, దివంగత సుష్మా స్వరాజ్ మద్దతు తెలిపి, పార్లమెంటులోనూ ప్రత్యేక రాష్ట్రం కోసం తమ గళం వినిపించారని బూర నర్సయ్య గౌడ్ అన్నారు. తనలాంటి వాళ్లు ఎందరో తెలంగాణ ఉద్యమంలో పని చేశారని, ఇప్పుడు వారంతా దూరంగా ఉన్నారని చెప్పారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఉమ్మడి నల్గొండ జిల్లాకు ఎయిమ్స్, కేంద్ర విద్యాలయం, పాస్ పోర్టు కేంద్రం తీసుకొచ్చానని చెప్పారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో ఉద్యమకారుల నోర్లు మూయబడ్డాయని చెప్పారు. బీజేపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. తాను పదవుల కోసం బీజేపీలోకి వెళ్లడం లేదన్నారు. తనలాంటి చాలామంది తెలంగాణ స్వప్నం కోసం పోరాటాలు చేశారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీతోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి సాధిస్తాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసమే తాను బీజేపీలోకి వెళ్తున్నట్లు చెప్పారు. తనతోపాటు భువనగిరి నియోజకవర్గం నుంచి చాలామంది బీజేపీలో చేరబోతున్నారని తెలిపారు.

## ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకూ కటాఫ్ ప్రకటించాలి

-మొదటి పేజి తరువాయి

కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్షలలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేయాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. 15వేల మంది ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చినట్లుగా ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు కూడా కటాఫ్ మార్కులను ప్రకటించాలన్నారు. గాంధీ భవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
ఎస్సీ, ఎస్టీలకు 40, బీసీలకు 50, ఓసీలకు 60 మార్కులు కటాఫ్ ఇచ్చారని.. ఈడబ్ల్యూఎస్ వాళ్లకు 50 మార్కులు కటాఫ్ గా ప్రకటించాలని జగ్గారెడ్డి కోరారు. ఇప్పటికే ఈ అంశాన్ని అసెంబ్లీ సమావేశాల్లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క లేవనెత్తారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రటరీ, కేటీఆర్, హోం మంత్రి వెంటనే దీనిపై స్పందించాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఈరోజే లేఖ రాస్తున్నానని జగ్గారెడ్డి వెల్లడించారు. ప్రభుత్వం స్పందించకపోతే ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈడబ్ల్యూఎస్ విద్యార్థుల పక్షాన ఆందోళన చేపడుతామన్నారు.

## బీఎస్పీ అధికారంలోకి వస్తే పేదల భూములు రెగ్యులరైజ్ చేస్తాం

-మొదటి పేజి తరువాయి

కోసం పోరాడుతున్న బాధితులను ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. అప్పటి హోమ్ మినిస్టర్ సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా 2011లో ఇందిరమ్మ ఇళ్ల స్థలాల పథకం కింద పట్టా సర్టిఫికేట్ లు మంజూరు చేసినా.. ఇప్పటికీ అవి అధికారుల దగ్గరే పెట్టుకొని కాలయాపన చేస్తూ బాధితులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు ఎకరాలకు ఎకరాలు కబ్జాలు చేస్తే సహకరిస్తున్నఈ ప్రభుత్వం.. 583 మంది పేదల అర్హతను ఎందుకు గుర్తిస్తలేదని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. ఇదే సర్వే నంబర్ లో 300 అక్రమ కట్టడాలను 58,59 జీవో కింద రెగ్యులరైజ్ చేసిన కేసీఆర్ ప్రభుత్వం పేద ప్రజల కడుపు కొట్టడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. కేసీఆర్ బడా పారిశ్రామిక వేత్తలతో చేతులు కలిపి వేల ఎకరాల పేదల భూములను అన్యాక్రాంతం చేశారని గుర్తు చేశారు. ఇదే మండలం బండరావిర్యాల గ్రామంలో 20 ఏండ్లుగా పారిశ్రామికవేత్తలతో చేతులు కలిపి పేదల భూములను మైనింగ్ జోన్ కింద తీసుకొని నిండు అసెంబ్లీలో తీర్మానం చేసి నేటికి నష్టపరిహారం ఇవ్వలేదని గుర్తు చేశారు.ఇదంతా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, కొంత మంది లీడర్ల కుట్రగా భావిస్తున్నామని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఇకమీద కేసీఆర్ కు ఓట్లేస్తే నిలువునా దోపిడీ చేసి బజార్లో నిలబెడుతాడని చెప్పారు. జాతీయ అధ్యక్షులు మాయావతి 1995 లో అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు లక్షల ఎకరాల పట్టా భూములు పంచిందన్నారు. అదే విధంగా తెలంగాణలో బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం పేదల భూముల రేగ్యులరైజ్ ఫైల్ మీదనే సంతకం చేస్తాం అని హామీ ఇచ్చారు.

## భారతదేశ కీర్తిని పెంచే శక్తి బీజేపీకే ఉంది

-మొదటి పేజి తరువాయి

లేని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని చెబుతున్నప్పుడు టీఆర్ఎస్ కు ఓటమి భయం ఎందుకని ప్రశ్నించారు. సొంత పార్టీ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని కలవలేని పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. రాష్ట్ర ప్రజల ఆశ, ఆకాంక్షలను మునుగోడు ప్రజలు నెరవేరుస్తారనే నమ్మకం తమకు ఉందన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని చండూర్ మండలం కొండాపురం, నేర్మాట గ్రామాల్లో డీకే అరుణ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా నియోజకవర్గంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజలకు మటన్, చికెన్ పంచుతున్నారంటూ డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుగోడులో 57 ఏళ్లు పైబడిన వారికి పింఛన్లు ఇవ్వలేదన్నారు. చాలా గ్రామాల్లోనూ 'మిషన్ భగీరథ' నీళ్లు రావడం లేదన్నారు. పాలమూరు, రంగారెడ్డిని దత్తత తీసుకుని ప్రతి ఎకరానికి నీరు ఇస్తానని హామీ ఇచ్చి ఎందుకు ఇవ్వలేదని కేసీఆర్ ను ప్రశ్నించారు. 'రైతుబంధు, దళితబంధు, గిరిజనబంధు పేర్లు చెప్పి మిగతా సంక్షేమ పథకాలను నిలిపివేశారు. ఇక ఎక్కడుంది బంగారు తెలంగాణ' అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసాన్ని కల్పించలేకపోయిందని చెప్పారు. భారతదేశ కీర్తిని పెంచే శక్తి బీజేపీ పార్టీకి మాత్రమే ఉందన్నారు. అవినీతి నాయకులకు బీజేపీ పార్టీ మీటర్లు పెడుతుంది గానీ, రైతులకు మాత్రం పెట్టదన్నారు.

## జీనోమ్ వ్యాలీలో రూ. 1100 కోట్ల పెట్టుబడులకు కేటీఆర్ శంకుస్థాపన

-మొదటి పేజి తరువాయి

నాణ్యమైన వర్క్‌ఫోర్స్, ఓవర్ ఆల్ ఇకోసిస్టం తదితర అంశాలు జీనోమ్ వ్యాలీని అత్యంత ఆకర్షణీయ లైఫ్ సైన్సెస్ క్లస్టర్‌గా తీర్చిదిద్దిందన్నారు. సీఆర్ఓలు, సీడీఎంఓలు ఉన్నాయని, సింజీన్, లారస్, క్యూరియా తదితర అనేక సీఆర్ఓలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని కంపెనీలు రానున్నాయన్నారు. వ్యాక్సిన్ల అభివృద్ధిలో తెలంగాణ ముందంజలో ఉందని, కోవిడ్ వ్యాప్తిస్తున్న సమయంలో వ్యాక్సిన్ల ఉత్పత్తిలో అత్యంత కీలకపాత్ర పోషించిందని కేటీఆర్ తెలిపారు.

## మూడేండ్ల లో చేయని అభివృద్ధి ఏడాదిలో చేస్తారా ?

మునుగోడు ఎమ్మెల్యేగా పనిచేసిన రాజగోపాల్‌రెడ్డి ఉప ఎన్నికల్లో గెలిస్తే ఏడాదిలో అభివృద్ధి చేస్తానని బీరాలు పలుకుతున్నారని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆరోపించారు. మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా నాంపల్లిలో మంత్రి మీడియాతో మాట్లాడారు. గెలిచిన తరువాత నియోజకవర్గం ముఖం చూడని రాజగోపాల్ రెడ్డిని నియోజకవర్గ ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు.వ్యక్తిగత స్వార్థం కోసం ఎన్నికలు తీసుకొచ్చిన ఆయనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు.కాంట్రాక్టులపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలపై కనీస అవగాహన లేదని మండిపడ్డారు. గెలిస్తే మునుగోడుకు వెయ్యి కోట్లు తీసుకొస్తానని ప్రచారం చేసుకుంటున్న బీజేపీ అభ్యర్థి దుబ్బాక, హుజూరాబాద్ ఎమ్మెల్యేలు ఎందుకు తీసుకురాలేకపోయారని విమర్శించారు .బీజేపీ నాయకులు ఏక వచనం తో మాట్లాడడం శోచనీయమని తెలిపారు. ఎన్నికల్లో గెలుపొందేందుకు బీజేపీ అడ్డదారులు తొక్కుతుందని అందుకు బీజేపి కార్పొరేటర్ వద్ద కోటి రూపాయలు దొరకడం ఒక నిదర్శనమని తలసాని ఆరోపించారు. మునుగోడులో ఫ్లోరోసిస్ లేకుండా చేసిన ఘనత కేసిఆర్‌దేనని మంత్రి పేర్కొన్నారు. మునుగోడులో టీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమాను వ్యక్తం చేశారు.

## ఈసారి పాల్వాయి స్రవంతికి అవకాశం ఇవ్వండి

-మొదటి పేజి తరువాయి

పార్టీకి మంచి స్పందన వస్తోందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు.. ఇప్పుడున్న ధరలను ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ములుగు, మునుగోడు నియోజకవర్గాల్లో తనపై ప్రజలు చూపుతున్న అభిమానంలో ఎలాంటి తేడా లేదన్నారు. మునుగోడు ఉద్యమాల, పోరాటల గడ్డ అని, చైతన్యవంతమైన ప్రజలు ఇక్కడ ఉన్నారని సీతక్క అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించేందుకు టీఆర్ఎస్, బీజేపీ డబ్బు సంచులను నమ్ముకున్నాయని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీలు అధికారంలో ఉండి ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే డబ్బుల సంచులు పట్టుకొని వస్తున్నారని, క్షేత్రస్థాయిలో అభివృద్ధి మాత్రం చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.
మునుగోడు ఉప ఎన్నిక బరిలో మొత్తం 47 మంది అభ్యర్థులు ఉన్నారు. నవంబర్ 3వ తేదీన ఉప ఎన్నిక జరగనుండగా, 6వ తేదీన ఫలితాన్ని వెల్లడిస్తారు. మునుగోడు ఉప ఎన్నిక రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు కీలకంగా మారింది. మునుగోడు ఉప ఎన్నికలో విజయం సాధిస్తే, రాబోయే ఎన్నికలపైనా ఆ ప్రభావం తప్పనిసరిగా ఉంటుందని అన్ని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో మునుగోడును సీటును గెలుచుకునేందుకు అన్ని పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

## మునుగోడు అభివృద్ధిపై ఎక్కడైనా సరే చర్చకు సిద్ధం

-మొదటి పేజి తరువాయి

సవాల్ విసిరారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలపై ఎవరికెంత అవగాహన ఉందో చూద్దామన్నారు. మునుగోడు ప్రజల ఆవేదన ఎవరికి ఎక్కువ అర్థమవుతుందో తేల్చుకుందామన్నారు. ప్రలోభాలకు గురి చేసే వారికి మునుగోడు ప్రజలు త్వరలోనే బుద్ది చెబుతారన్నారు. ఆడబిడ్డ శక్తి ఏమిటో మునుగోడు ప్రజలు ఉపఎన్నికలో చూపబోతున్నారన్నారు.తంగేడుపల్లిలో పాల్వాయి స్రవంతి రేవంత్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. మద్యంతో ఎన్నికల్లో గెలవాలని అనుకునే వారికి తగిన బుద్ధి చెప్పాలని... మీ భవిష్యత్తును మద్యానికి, డబ్బులకు తాకట్టు పెట్టొద్దని సూచించారు. మీ ఓటుతో తనను ఆశీర్వదిస్తే.. ప్రాణం ఉన్నంత వరకు మీ కోసం కొట్లాడుతానని పాల్వాయి స్రవంతి అన్నారు.మునుగోడులో గెలుపు కోసం అన్ని పార్టీలు హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. టీఆర్ఎస్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బీజేపీ నుంచి రాజగోపాల్ రెడ్డి బరిలో ఉన్నారు. టీఆర్ఎస్ నుంచి నుంచి మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రచారం చేస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఇవాళ్టి నుంచి ప్రచారం షురు చేశారు. ఇక పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కూడా మునుగోడులో పాల్వాయి స్రవంత తరపున ప్రచారం చేస్తున్నారు.

## తెలంగాణ జనసైనికులు సిద్ధం కండి

-మొదటి పేజి తరువాయి

" అని పవన్ వ్యాఖ్యానించారు. " నాది ఆంధ్ర అనే భావన ఆంధ్రవాళ్లకు లేదు. దీనికి కారణం ఏపీలో చరిత్ర చెప్పేవాళు లేరు. వైజాగ్ లో స్టీల్ ప్లాంట్ కోసం ఆంధ్ర నుంచి తెలంగాణ దాకా పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అయినా ఏపీలో కొంతమందికి కోపం రావడం లేదు" అని పేర్కొన్నారు. ఏపీలోని మంగళగిరిలో ఉన్న జనసేన కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పవన్ ఈ వ్యాఖ్యలు చేశారు. నిలబెట్టి తోలు వలుస్తా..
వైసీపీ నేతలపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిప్పులు చెరిగారు. తనను ప్యాకేజీ స్టార్ అంటే చెప్పుతో కొడతానంటూ చెప్పు చూపించి వార్నింగ్ ఇచ్చారు. ఇవాళ్టి నుంచి ఇక యుద్ధమే అని స్పష్టం చేశారు. ఏపీలో జనసేన ప్రభుత్వం ఏర్పడబోతోందని.. సీఎం అయితే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు వైసీపీ తాట తీస్తానని వెల్లడించారు. తప్పుడు మాటలు మాట్లాడితే నిలబెట్టి తోలు వలుస్తా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**ఒంటి చేత్తో మెడ పిసికేస్తా..**

'వైసీపీ గూండాల్లారా ఒంటి చేత్తో మెడ పిసికేస్తా.. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే కుదరదు.. నా కుటుంబాన్ని కూడా వదలలేదు. చట్ట ప్రకారం విడాకులు ఇచ్చి భరణం చెల్లించాను. మొదటి భార్యకు రూ. 5 కోట్లు .. రెండో భార్యకు ఆస్తి రాసిచ్చా. రాజకీయ ముఖచిత్రం మారబోతోంది. సిద్ధంగా ఉండండి. వైసీపీ నేతలు ఉత్తరాంధ్రలో పర్యటించారా ? వైజాగ్ స్టీల్ ప్రైవేట్ పరం కాకుండా కృషి చేస్తా. కార్మిక సంఘ నేతలు ముందుకు రావాలి. బీజేపీ, ప్రధాని అంటే గౌరవం ఉంది.. కానీ వాళ్లకు ఊడిగం చేయం. మంత్రులపై దాడులు జరిగాయంటూ ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో రాష్ట్ర గవర్నర్ వద్దకు నా బృందం వెళుతుంది. నేనేం లండన్ లో న్యూ యార్క్ లో పెరగలేదు' అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## ఎన్నికల హామీలు ఎక్కడ అమలు చేశారు?

-మొదటి పేజి తరువాయి

రాజగోపాల్ రెడ్డి బెదిరిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓట్లడగడానికి వచ్చి దౌర్జన్యం చేయడమేంటని రాజగోపాల్ రెడ్డిపై ఆయన మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప ఇప్పుడు కొత్తగా టీఆర్ఎస్ సర్కారు చేసిన అభివృద్ధి ఏమీ లేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. మునుగోడులో రోడ్లన్నీ గుంతలమయంగా మారాయని చెప్పారు. టీఆర్ఎస్ నేతలు చెప్పే బంగారు తెలంగాణలో మునుగోడు లేదా? అని నిలదీశారు. కేసీఆర్ ను సీఎం చేసింది రాష్ట్రం మొత్తం అభివృద్ధి చేయడానికి కాదా? అని ప్రశ్నించారు. మునుగోడును దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానంటూ మంత్రి కేటీఆర్ చెప్పే మాటలు నమ్మొద్దని ప్రజలను రేవంత్ రెడ్డి కోరారు.

## రాజగోపాల్ రెడ్డితోనే మునుగోడు అభివృద్ధి

-మొదటి పేజి తరువాయి

ఎన్ని నిధులు కేటాయించారో చెప్పాలని.. ఇందుకు తాను చర్చకు సిద్ధమని ప్రకటించారు. రాజగోపాల్ రెడ్డి ఒక్క రాజీనామాతో ప్రభుత్వం దిగి వచ్చిందన్నారు. గట్టుప్పల్ మండల ప్రకటన, 100 పడకల ఆసుపత్రి తిరిగి ఇక్కడకు వచ్చిందన్నారు. అలాగే ఆసర పెన్షన్ ల తో పాటు ప్రభుత్వం ఎన్నో కేటాయిస్తోందన్నారు.
ముఖ్యమంత్రిని ఫాంహౌస్ నుంచి బయటకు తీసుకొచ్చిన ఘనత రాజగోపాల్ రెడ్డికి దక్కుతుందన్నారు. 16 మంది మంత్రులు, 88 మంది ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు మునుగోడులో మకాం వేశారన్నారు. ఇంతమంది గతంలో ఇక్కడకు వచ్చారా అని నిలదీశారు. ఫ్లోరైడ్ సమస్యకు పరిష్కారానికి గత ప్రధాని వాజ్ పేయి కృషి చేశారని వెల్లడించారు. నవంబర్ 3న జరిగే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని కోరారు.

## చల్మెడ గ్రామంలో బాబుమోహన్ ఎన్నికల ప్రచారం



ఆపదలో ఉన్న వారిని ఆదుకునే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికే మునుగోడు ఉప ఎన్నికలో ఓట్లు వేసి గెలిపించాలంటూ బీజేపీ నాయకుడు, మాజీ మంత్రి బాబుమోహన్ పిలుపునిచ్చారు. ఇన్నాళ్లు మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిని ముఖ్యమంత్రి కేసీఆర్ మరిచిపోయారంటూ మండిపడ్డారు. కేసీఆర్, మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత నియోజకవర్గాల్లో మాత్రం అభివృద్ధికి కోసం నిధులు విడుదల చేస్తారు గానీ, మిగతా నియోజకవర్గాలను మరిచిపోతారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాలు ఆడే ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్ మాత్రమే అన్నారు. 'బాబుమోహన్ అబద్ధాలు చెప్పి నవ్వించడు. నిజాలు చెప్పి నవ్వించే వ్యక్తి' అని వ్యాఖ్యానించారు. మునుగోడు మండలం చల్మెడ గ్రామంలో బాబుమోహన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
మునుగోడు ఉప ఎన్నిక బరిలో మొత్తం 47 మంది అభ్యర్థులు ఉన్నారు. నవంబర్ 3వ తేదీన ఉప ఎన్నిక జరగనుండగా, 6వ తేదీన ఫలితాన్ని వెల్లడిస్తారు. మునుగోడు ఉప ఎన్నిక రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు కీలకంగా మారింది. మునుగోడు ఉప ఎన్నికలో విజయం సాధిస్తే, రాబోయే ఎన్నికలపైనా ఆ ప్రభావం తప్పనిసరిగా ఉంటుందని అన్ని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో మునుగోడును సీటును గెలుచుకునేందుకు అన్ని పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఇప్పటికే ప్రచారంలో మరింత స్పీడు పెంచాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులు హోరా హోరీగా ప్రచారం చేస్తున్నారు. టీఆర్ఎస్ పార్టీ నుండి అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి పాల్వాయి స్రవంతి, బీఎస్పీ నుంచి అందోజు శంకరాచారి, టీజేఎస్ నుంచి పల్లె వినయ్ కుమార్ బరిలో ఉన్నారు. ఇప్పటికే అభ్యర్థులు ఎవరికి వారు సరికొత్త వ్యూహాలతో ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారు.

# 30,400 గడపలు సందర్శించిన ఎమ్మెల్యే టీజేఆర్

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, మరియు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో బూచేపల్లి వారి కుటుంబ సహాయ సహకారాలతో సంతనూతలపాడు నియోజకవర్గంలోఎమ్మెల్యే టీ జె ఆర్ సుధాకర్ బాబు మేనెల 13వ తేదీన నాగులుప్పలపాడు మండలం తిమ్మసముద్రం గ్రామంలో ప్రారంభించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం అక్టోబరు నెల 18వ తేది మంగళ వారం మద్దిపాడు మండలం వెంకట రాజుపాలెం పూర్తయిననాటికీ 35 సచివాలయాలు, 70రోజులు పూర్తి చేసుకుని 30,400 ఎముప్పై వేల నాలుగు వందల) గడపలను 304 గంటలు పాటు ఎమ్మెల్యే టీ.జే.ఆర్ సుధాకర్ బాబు అలుపెరగకుండా శ్రమించి ఆ గడప లను సందర్శించి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ ఫలాలు ఆయా గడపలకు చేరాయ లేదా అంటూఅడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగనన్న పాలనలో సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి చేరాయని గడపగడప కార్యక్రమంలో ద్వారా రుజువైందన్నారు. ప్రజలు 98% సంతృప్తి స్థాయిలో ఉందనటానికి నిదర్శనంగా గడపగడప కార్యక్రమం ద్వారా తెలుసుకోవడం జరిగిందన్నారు. సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా ముందుకు తీసుకుని వెళుతున్నట్లు తెలిపారు రాబోయే 2024 లో సీ.ఎం. జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అవ్వటం తధ్యమని ప్రజా ఆదరణ చూస్తుంటేనే తేటతెల్లమవుతుందన్నారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ దాని తోక పార్టీ అయినా జనసేన పార్టీలు అమరావతి రాజధాని పేరుతో మభ్యపెడుతున్నారని ,దీనికి ప్రజా ఆమోదం లేదని , కోస్తాంధ్ర ,ఉత్తరాంధ్ర, రాయలసీమ మూడు ప్రాంతాల అభివృద్ధి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు.. టీ.డీ.పి కి రాబోయే రోజుల్లోఅమరావతి నినాదంతో వారికి డిపాజిట్లు కూడా రావని,మూడు రాజధానుల ద్వారా వికేంద్రీకరణ జరుగుతుందని దీని ద్వారా అన్ని ప్రాంతాలకు సమాన అవకాశాలు తోపాటు పరిపాలన కూడా ప్రజలకు అందుబాటు లోకి అందుతుందన్నారు. ఈపాటికి గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాలలో సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్ల ద్వారా పరిపాలనను ఇళ్ళ ముంగిటికే తీసుకువచ్చామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని వాలంటీర్ గుర్తించి వారికి సంక్షేమ ఫలాలు పార్టీలకతీతంగా నేరుగా అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు దీంతోపాటు ప్రతి గ్రామంలో సచివాలయ కాంప్లెక్స్ భవన నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. నియోజక వర్గంలో 800 కోట్ల నిధులతో పనులు చేసేందుకుగత చీమకుర్తి పట్టణంలో జరిగిన సభలో సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళామన్నారు త్వరలోనే ఆ పనులకు ఆమోదము లభిస్తుందని దీని ద్వారా పూర్తిస్థాయి నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తానని తెలిపారు గ్రామాలలో గడపగడప కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందని ఆయన అన్నారు



అనంతరంఎమ్మెల్యే టీ జె ఆర్ సుధాకర్ బాబు కి మద్ది పాడు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం శాలువ కప్పి గజపూల మాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్ కట్ చేయుంచారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండవ అప్పారావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చుండూరి రవిబాబు, ఎంపీపీ వాక అరుణ కోటిరెడ్డి, జెడ్పిటిసి తేళ్ల భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీలు వెంకట్రావు, విజయలక్ష్మి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెళ్ళ బంగారు బాబు, మోరబోయిన సంజీవరావు, పోతినేని శ్రీనివాసరావు ,నర్రా సురేష్ బాబు ,నాగులుప్పలపాడు మండల పార్టీ అధ్యక్షులు పోలవరపు శ్రీమన్నారాయణ, రాష్ట్ర సాంఘిక సంక్షేమ సంస్థ డైరెక్టర్ నారా విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి,, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు సన్నపరెడ్డి రమణమ్మ ,మాజీ ఎంపీటీసీ గుడ్డపాతల రవి, సర్పంచ్ బెజవాడ రాము, మార్నే నేని వెంకటేశ్వర్లు, బొమ్మల దేవదాసు, తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు సర్పంచులు ,ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# 7200 నినాదంతో ప్రజల ముందుకెళ్తాం

- అవినీతిని కూకటివేళ్లతో కదిలించడమే 7200 లక్ష్యం
- ఇంటికొక తీన్మార్ మల్లన్నను తయారు చేస్తాం
- తీన్మార్ మల్లన్న బాటలో అడుగులో అడుగు వేస్తూ ఉత్సాహంగా 7200 టీం లోకి వస్తున్న యువకులు





ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ,తుర్కయంజాల్ మున్సిపాలిటీ, మరియు ఆదిభట్ల మున్సిపాలిటీలకు చెందిన యువకులు భారీ ఎత్తున 7200 టీం లోకి వచ్చిన సందర్భంగా వారికి కండువా కప్పి 7200 లోకి స్వాగతం పలికిన ఇబ్రహింపట్నం నియోజకవర్గం కన్వీనర్ పూజరి సుధాకర్, కోకన్వీనర్ దాసరమోని నర్సింహ్మా టీంలోకి ఆహ్వానించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మల్లన్న టీంలో చేర్చుకుంటూ మని తెలిపారు.

7200 నినాదంతో ప్రజల ముందుకెళ్తాం... ఇంటికొక తీన్మార్ మల్లన్నను తయారు చేస్తామని భవిష్యత్ తరాలకి వెలుగు నింపడానికి 7200 మూమెంట్ పనిచేస్తుందని తెలిపారు. తెలంగాణలో ఉచిత విద్య, వైద్యం, సత్వర న్యాయం, అవినీతి లేని రాజకీయం,అన్నారు. ఎక్కడ ఎలాంటి అన్యాయం జరిగినా వారి ప్రశ్నించి సక్రమంగా పనిచేసేలా చేస్తామన్నారు. ఈ సందర్భంగా వారికి అక్రమాల గుండెల్లో గుణాపాలు దీపుతామని హెచ్చ కండువాలు కప్పి టీంలోకి ఆహ్వానించారు. రించారు. ఇందుకోసం ఇంటికొక తీన్మార్ మల్లన్నని తయారు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమనికి శ్రీను, చారి, సాయిచారి సురేష్ , ప్రవీణ్, కుమార్, విష్ణు, సురేష్, శివ, లింగం ,గణేష్, సుధాకర్ ,విష్ణు మహేష్ ,పవన్ ,కుమార్ ,ప్రవీణ్, విష్ణు, వివేకానందా, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళకు కుట్టుమిషన్ వితరణ

నేరళ్ల విశ్వనాథం పుట్టినరోజు సందర్భంగా తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళ ఈదర నాగలక్ష్మి కి కుట్టుమిషన్ ను అందజేశారు,ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దగ్గుల రాజశేఖర్ రెడ్డి,డిసిలు ఎంజెఎఫ్ మిట్టపల్లి నరసింహారావు,పులబాల




వెంకటేశ్వర్లు,సెక్రటరీ వేమిరెడ్డి వెంకట్ నారాయణరెడ్డి, ట్రెజరర్ అనుమోలు సర్వేశ్వరరావు,నేరెళ్ల వెంకటేశ్వర్లు,లయన్స్ క్లబ్ సభ్యులు నంబూరు కనకదుర్గ ప్రసాద్,శీలం వెంకటరెడ్డి,బెల్లంకొండ ఆంజనేయులు,కేతేపల్లి భాస్కరరావు,తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డిదేగెలుపు

- పేదింట్లో దేవుడు సిఎం కేసీఆర్
- సిఎం కేసీఆర్ రుణం తీర్చుకోవడానికి సిద్ధంగా మునుగోడు ప్రజలు



తెలంగాణ రాష్ట్రం లో సకల వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నరని ప్రతి పేదోళ్ల ఇంటా దేవుడు సిఎం కేసీఆర్ అని సిఎం కేసీఆర్ రుణం తీర్చుకోవడానికి మునుగోడు ప్రజలు సిద్ధంగా ఉన్నరని కొత్తపల్లి సర్పంచ్ ఎండి హబీబ్ అన్నారు. సోమవారం మునుగోడు నియోజకవర్గం మర్రిగుడెం.. మండలంలోని ఎర్రగండ్లపల్లి,అజిలాపూర్, నరసింహపురం గ్రామాలలో మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మద్దతుగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి వారితో కలిసి వారి సైన్యంతో కొత్తపల్లి గ్రామ సర్పంచ్ ఎండి హబీబుద్దీన్ ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయమని కోరడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటా సంక్షేమం ప్రతి ముఖంలో ఆనందం నింపుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రుణం తీర్చుకోవాలని మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్, మొండి గౌరెల్లి సర్పంచ్ బండి మీద కృష్ణ మాదిగ తెరాస నాయకులు పాల్గొన్నారు.

# మునుగోడు లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

మునుగోడు లో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని ఆమనగల్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి అన్నారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తోనే పార్టీ గెలుస్తుందని అన్నారు. మునుగోడు లో బిజెపి పార్టీ ని ఎందుకు గెలిపించాలని బాలస్వామి ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచినందుకా లేక తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అన్యాయం చేస్తున్నందుకా... బీజేపీ పార్టీకి ఓ టు ఎందుకు వేయాలో చెప్పాలని ఆయన బిజెపి పార్టీని ప్రశ్నించారు.

# బోధ నిర్మూలన బోధ మాత్రలు పంపిణీ

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్






సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చాంబరు నందు బోధ మాత్రల పంపిణీ కార్యక్రమం పై జిల్లా సమన్వయ సమావేశం నిర్వహించారు సమావేశంలో జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో బోదరహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు సూర్యాపేట జిల్లాలో 2306 ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో సుమారు పదిమంది ప్రత్యేక అధికారుల సమన్వయంతో జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను సమన్వయ పరుస్తూ ప్రతి ఒక్కరూ డి ఈ సి ఆల్బెండజోల్ మాత్రలు మింగే విధంగా ఈనెల 20వ తారీకు నుంచి బోదకాలు మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలియజేశారు సూర్యాపేట జిల్లాలో దాదాపు 52 71 కేసులు ఉన్నట్లు అందులో 2300 మంది తెలంగాణ ప్రభుత్వం తరఫున పెన్షన్ అందుకున్నట్లు కలెక్టర్ తెలి పారు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సూర్యాపేటలో ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు పూర్తయినట్లు ఈరోజు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు ప్రత్యేక డిఇసి మరియు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖలోని ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు సూపర్వైజర్లు అంగన్వాడి కార్యకర్తలు మరియు స్వచ్ఛంద సహాయకులు పాల్గొంటున్నట్లు తెలియజేశారు ఒక్కసారి డి ఈ సి మాత్ర మింగడం వల్ల 100% బోదకాలు నుంచి రక్షణ పొందవచ్చని అన్నారు కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ నాజియా మాట్లాడుతూ బోధవ్యాధి కలుగజేయు దోమల పెరుగుదల వల్ల కొన్ని ప్రాంతాలలో ఈ వ్యాధి ఎక్కువగా ఉందని దీనిని అరికట్టేందుకు గ్రామపంచాయతీలు మరియు మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకొని పారిశుధ్యం మెరుగుపడేలా చూడాలని అన్నారు వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మాత్రలు మింగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నిరంజన్ డాక్టర్ హర్షవర్ధన్ సిపిఓ వెంకటేశ్వర్లు డీడబ్ల్యుఓ జ్యోతి పద్మ బీసీ అభివృద్ధి అధికారి అనసూర్య డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి డాక్టర్ చంద్రశేఖర్ డాక్టర్ జయ మాస్ మీడియా అధికారి అంజయ్య కిరణ్ అరుణ కృష్ణమూర్తి సాంఘిక సంక్షేమ అధికారి దయానంద రాణి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు రైతు మృతి.



గూడూరు మండలం లోని లక్ష్మీపురం గ్రామంలో తేజావాత్.

మల్సూర్ (50) పొలంలో పనులు చేస్తుండగా అకాల వర్షం రావడం తో చెట్టుక్రింద కూర్చున్న ఉన్న మల్సూర్ పై పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన లక్ష్మీపురం లో చోటుచేసుకుంది. మల్సూర్ కు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నాడు. ఈమధ్య కాలంలో అప్పులు తెచ్చి పెద్ద కుమార్తె పెళ్ళిచేసి,ఈసారి పంట్ట మీద వచ్చే రాబడి తో అప్పులు తీర్చి చిన్నకూతురి పెళ్లి చేయాలనుకున్న ఆ తండ్రి అకాల మరణం చెందడం తో ఆకుట్టుబానికి తీరని లోటు అని ఈసంఘట విన్న ఆ గ్రామ ప్రజలు కన్నీరుమున్నీరుగా వలపోస్తున్నారు,నీరు పేద కుటుంభమైన మల్సూర్ కుటుంబానికి ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# వీధి వ్యాపారులకు గొడుగులు వితరణ




మండల పరిధిలో ని నూతనకల్ గ్రామానికి చెందిన వీధి వ్యాపారులు సులగం నరసింహ రావు,షేక్ సైదులు కు మంగళవారం గొడుగులను అందజేశారు,ఈ గొడుగులను తల్లాడ లయన్స్ క్లబ్ కు డిస్టిక్ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు వితరణ చేశారు,అనంతరం లయన్స్ క్లబ్ లో మిట్టపల్లి కి చెందిన ఐదుగురు కొత్త సభ్యులు సభ్యత్వం తీసుకున్నారు,ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దగ్గుల రాజశేఖర్ రెడ్డి,డిసీలు మిట్టపల్లి నరసింహారావు,పులబాల వెంకటేశ్వర్లు,సెక్రెటరీ వేమిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు బెల్లంకొండ ఆంజనేయులు,చిట్టా నాగేశ్వరరావు,ఎస్.కె మైబు,మోటమర్రి రమేష్, గూడూరు సతీష్ రెడ్డి,ఎలినేని రాంబాబు,చిత్తులూరి నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.


# జెడ్పీ హైస్కూల్లో సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపి ధర్నా-వినతిపత్రం..



మునుగోడు లో బిజెపి ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా గెలుపు మాత్రం బిఆర్ఎస్ పార్టీదే అని బాలస్వామి అన్నారు. తొర్రూరు మండల కేంద్రము లో జెడ్పీ హైస్కూల్లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఏబీవీపి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి

అనంతరం డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపి తొర్రూరు పట్టణ కార్యదర్శి గంగాధర సిద్దు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రసిద్ధి గాంచిన తొర్రూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేడు సమస్యలకు నిలయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.వాటర్ ట్యాంకుల్లో నాచు పేరుకుపోయిచెత్తా చెదారం తో ఉండడం వల్ల విద్యార్థులు ఆ నీటిని తాగకుండా దగ్గర లో ఉన్న షాపులో త్రాగునీరు కొనుక్కుని తాగుతున్నారు అని, మధ్యాహ్న భోజనం అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల రుచికరంగా,నాణ్యత లేకుండా ఉంటుందని, ప్రభుత్వం నుంచి విద్యార్థులకు ఇంతవరకూ యూనిఫామ్ అందించలేదని వెంటనే విద్యార్థులకు యూనిఫామ్ అందించాలని కోరారు.మూత్రాశయాలు , మరుగుదొడ్లు విద్యార్థులకు ముఖ్యంగా మెగా విద్యార్థులకు సరిపడా లేకపోవడం వల్ల పాఠశాల ఆవరణలో నే విద్యార్థులు మూత్ర విసర్జన చేస్తున్నారు అని, వెంటనే విద్యార్థులకు సరిపడా టాయ్ లెట్ లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.జెడ్పీ హైస్కూల్ కాంప్లెక్స్ ద్వారా లక్షలాది రూపాయలు ఆదాయం ఉన్నా కూడా పాఠశాల అభివృద్ధికి రూపాయి కేటాయించక పోవడం దారుణమని కాంప్లెక్స్ ద్వారా వచ్చే ఆదాయం పాఠశాల అభివృద్ధికి కేటాయించి తొర్రూరు ఉన్నత పాఠశాల పునర్ వైభవానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యా శాఖ అధికారులు స్పందించి పాఠశాలపై నిరంతరం ప్రత్యేక చొరవ చూపి అభివృద్ధి కి క్రృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపి నాయకులు శివ, శ్రీకాంత్, గణేష్, మహేష్,సాయి,ఉదయ్, శేఖర్,సిద్దు తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా నూతన పంచాయతీ కార్యదర్శులు సంఘము ఎంపిక



కనిగిరి మండల పంచాయతీ కార్యదర్శులు సంఘము నూతన కార్యవర్గము ఎన్నిక జరిగినది.నూతనగా ఎన్నిక కాబడిన కనిగిరి మండల పంచాయతీ కార్యదర్శులు సంఘము అధ్యక్షులు కె సిహెచ్ అంకమరాజు,కార్యదర్శి పి నాగరాజు మరియు ఇతర సభ్యులను కనిగిరి మండల పరిషత్ అధ్యక్ష్యులు శ్రీ దంతులూరి ప్రకాశం మరియు జడ్పీటీసీ సభ్యులు శ్రీ మడతల కస్తూరి రెడ్డి సన్మానించి అభినందనలు తెలియజేసినారు.ఈ కార్యక్రమములో కనిగిరి మండల EoPRRd అన్నమ్మ , AO ప్రన్సిస్ బాబు , sr asst Âంహ్మత్ భాష ,కనిగిరి మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతే ఆరోగ్యానికి తొలిమెట్టు!

- పారిశుద్ధ వ్యవస్థ పకడ్బందీగా ఉండాలంటూ
- పనివేళలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హితవు పలికిన మున్సిపల్ చైర్మన్.
- తడి మరియు పొడి చెత్త అవగాహన సదస్సు.






భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు పట్టణ మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మిక వ్యవస్థ పకడ్బందీగా పనిచేయాలని అలాగే తడి ,పొడి చెత్తను వేరు చేయాలని రోడ్ల డ్రైనేజ్ వ్యవస్థను శుభ్రపరచాలంటూ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. పని వేళలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మరియు కమిషనర్ అంకు షావలి సానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ దే విజయం

**ప్రచారంలో పాల్గొన్న రైతు బంధు సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి**




తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటా సంక్షేమం ప్రతి ముఖంలో ఆనందం నింపుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రుణం
తీర్చుకోవాలని మునుగోడు ఉపఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని రంగారెడ్డి జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య, రగన్నగూడా మాజీ సర్పంచ్ కందాడి లక్ష్మారెడ్డి, రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ సామ సంజీవ రెడ్డిలతో కలిసి మునుగోడు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తరుపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ మునుగోడు లో టీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వం లో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు. దేశ రాజకీయాల్లో సైతం సీఎం కేసీఆర్ కి ఎదురులేదని అన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్ రెండోవసారి



కనిగిరి మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్గా రెండవసారి ఎన్నిక కాబడిన Y సరితా రెడ్డి , EX ZPTC YM ప్రసాద్ రెడ్డి కు కనిగిరి రిటైల్ కిరాణా మర్చంట్ అసోసియేషన్ నాయకులు బచ్చు రమేష్ తడికమల్ల వెంకటేశ్వర్లు చప్పరం కోటేశ్వరరావు గునుపూటి రమేష్ గొల్ల సత్యనారాయణ కేసర్ల నారాయణ నీలిశెట్టి కేశవ గోపిశెట్టి మహా లక్ష్మయ్య తాళ్లూరి సురేష్ నూకల ప్రసాదు సూరి రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి సాల్వాతో సత్కరించారు.

## మలేరియా నివారణ ప్రతిఒక్కరి బాధ్యత



:పెద్దారవీడు మండలంలోని సుంకేసుల గ్రామంలో మార్కాపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇశ్రాయేలు మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డేని నిర్వహించాలని రోగాల వ్యాప్తికి ప్రధానంగా దోమలే కారణమని,ఇంటి పరిసరాలలో,వీధుల్లో నీరు నిల్వ చేరడంతో దోమలు విపరీతంగా పెరిగి వ్యాధుల వ్యాప్తికి కారకులుగా మారుతున్నాయని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి దోమల ఉత్పత్తి కాకుండా తగు జాగ్రత్తలు వహించాలని దోమలు కుట్టకుండా దోమ తెరలు నియోగించాలని,నీటినిల్వ ప్రాంతాలలో ఆయిల్ బాటిల్స్ ఉపయోగించి దోమల వృద్ధిని అరికట్టాలని తెలిపారు.రోడ్లు మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని,చెత్తాచెదారం నిల్వ ఉంచరాదని తెలిపారు. ప్రజలలో అవగాహన కల్పించాలని,వ్యాధులు ప్రబలినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయడంతోపాటు అవగాహన సదస్సులు ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఆరోగ్య శిబిరాలు

- సబ్ యూనిట్ అధికారి ఇశ్రాయేలు

నిర్వహించాలని వైద్య సిబ్బందికి తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచి గుడ్డెపోగు రమేష్,పంచాయతీ కార్యదర్శి ఆర్.పెద్దిరాజు,ఎం ఎల్ హెచ్ పి శ్రావణి, ఏఎన్ఎంలు బి.నిర్మల,బి. సుభానమ్మ,విఆర్ఓ షేక్. కాశీంపీరా,హెల్త్ఫర్ అండ్ డేడికేషన్ అసిస్టెంట్ కె. శ్రీనునాయక్,ఆశావర్కర్లు, స్వచ్ఛభారత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లియో క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**- విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్**




ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో కళాశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్ ఆదేశానుసారం లియో క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సందడిగా జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.జ్యోత్స్నప్రభ వ్యవహరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజసేవలో విధిగా పాల్గొనాలన్నారు. కళాశాల లియో క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ చింతల రాకేష్ భవాని మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఈ లియో క్లబ్ దోహదపడుతుందన్నారు. లియో క్లబ్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందరాజు లియోలు చేయవలసిన విధులను గూర్చి వివరించారు. లియో క్లబ్ సలహాదారు డాక్టర్ వసుధా రాణి సభా సమన్వయం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఇలియాస్ అహ్మద్ ,జోనల్ అధ్యక్షులు మారుతి ప్రసాద్, అధ్యాపకులు డా.సుబ్రహ్మణ్యం,రవీందర్ ,డా.సురేష్ రెడ్డి, డా.శశిధర్ ,డా.సురేష్ లు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన నూతన కార్యవర్గం వరుసగా అనురాగ్ కుమార్ పాండే అధ్యక్షులు, సెక్రటరీ మల్లిక కోశాధికారి రవి, కిరణ్ వైస్ ప్రెసిడెంట్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.

## పిడుగు పడి వ్యక్తి మృతి



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో బయ్యారం పెద్ద చెరువు సమీపంలో మంగళవారం పిడుగు పడి వ్యక్తి మృతి చెం దాడు..స్థానికుల తెలిపిన సమాచారం మేరకు కోటగడ్డ గ్రామానికి చెందిన మెస్సు కిరణ్24 సం. మంగళవారం పశువులను మేతకు మేపేందుకు బయ్యారం పెద్ద చెరువు సమీపంలో నక్కలగుట్ట వద్దకు తోలుకు వెళ్లాడు సాయంత్రం ఒకసారి ఉరుము మెరుపులతో పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు.. మృతుని వార్త తెలుసుకొన్న కుటుంభ సభ్యులు శోక సముద్రంలో మునిగి పోయారు.

## వై పాలెంలో నిర్వహించే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి



యర్రగొండపాలెంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీఏ పీడీ బీ. బాబురావు తెలిపారు. మంగళవారం దోర్నాలలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పశ్చిమ ప్రాంత యువత కోసం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు వై పాలెంలో 25 కంపెనీలతో 2500 ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాసర్ రెడ్డి, వెలుగు ఏపీఎం పోలయ్య, ఏరియా కో - ఆర్డినేటర్ కృష్ణారెడ్డి, ఎంఈఓ మస్తాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కుల సంఘం నేతలకు 20వేలు ఆర్థిక సహాయం చేసిన నెహ్రూ నాయక్

ఈ నెల 19, నుండి ,21,వారకు యాదగిరి గుట్టలో జరుగుతున్న కల్లుగీత కార్మిక సంఘం 3వ రాష్ట్ర మహాసభ కు డోర్నకల్ మండలం మన్నెగూడెం గ్రామం నుండి తరలి వెళ్తున్న గౌడ సంఘం నేతలకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన డోర్నకల్ నియోజకవర్గం బాధ్యులు మాలోత్ నెహ్రూ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కొండపల్లి రఘురామ్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం 20 వేల రూపాయలు వారికి అందించారు. గౌడ సంఘం నేతలు మాట్లాడుతూ తమకు ఆర్థిక సాయం అందించిన నెహ్రూ నాయక్ కు రఘురామ్ రెడ్డి, కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నెగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు మనికంటి నరసయ్య, గౌడ్ సంఘం గ్రామ అధ్యక్షులు రెడ్డిమల్ల శ్రీను, కమిటీ సభ్యులు ఆకుల వేంకన్న,ఉడుగుల శ్రీను, రెడ్డిమల్ల నరసయ్య, కాసాని వీరబాద్రం, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు

## సొసైటీ చైర్మన్ ను పరామర్శించిన ఎమ్మెల్యే

గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న కురవి మండలం గుండ్రాతిమడుగు పిఎసిఎస్ చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి,ను ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, సోమవారం పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి,దొడ్డ గోవర్ధన్ రెడ్డి, రవి నాయక్, రాజునాయక్, కృష్ణ తదితరులు ఉన్నారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com